

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా





సంపుటి - 07 | సంచిక 105 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 16, మార్చి 2026 | పేజీలు 6 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్





# పేదలను ఆదుకోవాలి!

- పేదరిక నిర్మూలనకు కట్టుబడని ప్రభుత్వాలు
- పట్టేదన్ని ఇండ్లు నిర్మించి పట్నమంతా ప్రచారం చేస్తున్నారు
- సరియైన ఇండ్లు లేని పేదలు కోటికి చేరువవుతున్నారు
- పట్టణాలకే పరిమితమవుతున్న అభివృద్ధి
- దేశవ్యాప్తంగా పెరిగిపోతున్న అనాథ ఆశ్రమాలు
- అన్ని రాష్ట్రాల్లో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న వృద్ధాశ్రమాలు
- సేవా ఆశ్రమాలు పెరిగిపోతున్నాయి
- ప్రభుత్వ సేవా ఆశ్రమాలు తగ్గిపోతున్నాయి
- పేదల అభివృద్ధికి ప్రభుత్వాల చర్యలు ఎక్కడ
- పేదలను తిప్పల పెడుతున్న ప్రభుత్వ కార్యాలయాలు
- పేదల సొమ్మును పేదలకే పంచుతూ సేవా అంటున్నారు
- డాక్టర్ బరిగెల శివ





హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-

పేదల అభివృద్ధికి కట్టుబడతామని మాట్లాడుతున్న ప్రభుత్వాలు ఆచరణలో మాత్రం నిజాయితీని కనపరచ లేకపోతున్నాయని డాక్టర్ బరిగెల శివ సూటిగా నిలదీశారు. పేదలను ఆదుకోవాలని బేషరతుగా కోరారు. తెలుగు రాష్ట్రాల్లో పేదరికం విపరీతంగా పెరిగిపోతుందని దానికి పూర్తి బాధ్యతగా పాలకుల ఆలోచన విధానాలు పరిపాలనాపరంగా సరిగా లేకపోవడమే కారణాలుగా చూడగలమన్నారు. పట్టెడన్ని సేవా కార్యక్రమాలను పట్టణాలు దాటే విధంగా ప్రచారాలు చేస్తుండడం చూడడానికే విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర విషయానికి వస్తే సుమారుగా 10 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేస్తామని ప్రమాణ పూర్వకంగా హామీ ఇచ్చిన ప్రభుత్వం మొదటి దశ రెండవ దశ అంటూ పేదలను మభ్యపెడుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విషయానికి వస్తే ప్రజా సంక్షేమానికి ఆమడ దూరాన పరిపాలన నడుస్తుందని ప్రతిపక్షాలు తీవ్రస్థాయిలో విమర్శిస్తూ ఆధారాలతో కూడిన నిరూపణను కనపరుస్తున్నారని గుర్తు చేశారు. పేద విద్యార్థులు చదువుకుంటున్న మెడికల్ కళాశాలలను అభివృద్ధి పరచడంలో ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి కనపర్చిన ప్రత్యేక శ్రద్ధ ప్రస్తుత ప్రభుత్వం కనపరచకపోవడం ఎంతో బాధాకరమన్నారు. పైగా మెడికల్ కళాశాలను ప్రైవేటు పరం చేస్తూ పేద విద్యార్థులను డాక్టర్ విద్య చదువుకు దూరం చేయాలని చూడడం ఎంతో బాధాకరం ఉన్నారు. వేల సంఖ్యలో

## డ్యూటీలు ఒక రాష్ట్రంలో... కుటుంబాలు మరో రాష్ట్రంలో..!

హోంగార్డుల కన్నీటి విజ్ఞప్తి - స్థానికత ఆధారంగా వెంటనే బదిలీలు చేయాలి "అయ్యా సీఎం సార్లు... మా బాధను వినండి"

5



## బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్ పార్టీ..

కాల్పుల కలకలం!

5




## ఇది మీ ప్రభుత్వం, నేను మీ సోదరుడిని ఇఫ్తార్ విందులో సీఎం రేవంత్ రెడ్డి

2

## షాపింగ్‌కు తీసుకెళ్లలేదని.. కన్నబిడ్డల గొంతు నులిమి తల్లి ఆత్మహత్య

5






## మహిళలు మార్పుకు నాయకులు కావాలి

గ్రామీణ మహిళలు ఉద్యోగార్థులు కాదు, ఉద్యోగ సృష్టికర్తలు కావాలి

బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు నా జీవితం ప్రజాస్వామ్యం ఇచ్చిన అవకాశాల ఫలితం

షీ స్పార్క్స్ 2026 సదస్సులో మంత్రి సీతక్క

5

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem TV

# పేదలను ఆదుకోవాలి

మొదటి పేజీ తరువాయి

వాలంటీర్లను తొలగించి ప్రభుత్వ సంక్షేమాలు నేరుగా పేదలకు చేరవేసే భుహోత్తర కార్యక్రమాన్ని నిలుపుదల చేశారని తీవ్రంగా విమర్శించారు.తెలంగాణలో చూసిన ఆంధ్రాలో చూసిన రైతు సంక్షేమం నత్తనడకన సాగుతుందని రైతులకు మేలు చేయడంలో ప్రభుత్వాలు తీవ్రంగా వెనుకబడిపోయాయని గుర్తు చేశారు.రైతులకు సకాలంలో నాణ్యమైన సౌకర్యాలు అందించాల్సిన ప్రభుత్వాలు నిజాయితీ తప్పుతున్నాయని బాధ వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణం ఏమో గాని ప్రభుత్వ పాలనంత కక్షసాదింపు చర్యలకే పరిమితమైపోతున్నట్లుగా ఆంధ్రప్రదేశ్ పాలకుల తీరు చూడచక్కగా కనిపిస్తుందన్నారు.ప్రభుత్వ కార్యాలయాలు ప్రజా సేవ కోసం చూపిస్తున్న నిరసత్వాన్ని ప్రభుత్వం పట్టించుకోకుండా పోతుందని గుర్తు చేశారు.ఇరు రాష్ట్రాల నాయకులు ఢిల్లీ చుట్టూ ప్రయాణాలు చేయడం ప్రభుత్వ సొమ్మును తీవ్రమైన స్థాయిలో వృధాగా ఖర్చు చేయడం వలన పేద ప్రజలను ఆదుకోలేకపోతుందని తీవ్రంగా విమర్శించారు.పేదలను ఆదుకోవాలంటే రాజకీయ నాయకులు ప్రత్యేక శ్రద్ధను కనపర్చాల్సింది పోయి వ్యక్తిగత అభివృద్ధిలో ప్రత్యేక శ్రద్ధను కనపరుస్తూ పేదలను ఆదుకోవడంలో పూర్తి వెనుక వాడుతనాన్ని ప్రదర్శిస్తున్నారని గుర్తు చేశారు.ఎక్కడలేని విధంగా తెలుగు రాష్ట్రాల్లో పేదరికం అనేది పెరిగిపోతూనే మతవిద్వేషాలు రెచ్చగొట్టబడుతున్నాయని సోషల్ మీడియా వేదికగా మతాల మధ్య జరుగుతున్న దాడులు పేదరికాన్ని పెరిగేలా చేస్తున్నాయి తప్ప తగ్గిపోవడానికి ఏమాత్రం సహాయపడటం లేదన్నారు.ముందు చూపు లాంటి దూరదృష్టితో పేదరిక నిర్మూలనకు కట్టుబడి ఉన్నామని తెలుపుతున్న ప్రభుత్వాలు పేదల చెందాల్సిన సంక్షేమాలను అమలు పరచడంలో ఎందుకు ఆలస్యం చేస్తున్నారని నిలదీశారు.పేద ప్రజలు అన్ని విధాల అభివృద్ధి చెందినప్పుడే ప్రభుత్వాలు గర్వంగా ప్రజాస్వామ్యంలో నిలదొక్కుకోవలన్న సంగతిని పాలకులు పూర్తిగా విడమచారని గుర్తు చేశారు.సాంకేతిక ఎన్నికల అభివృద్ధి పెరిగిపోయిన తర్వాత పేద ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనలు రాజకీయ నాయకులలో తగ్గుముఖం పట్టాయన్నారు.ప్రజా సంక్షేమలకు కట్టుబడి లేకనే ఇరు రాష్ట్రాల్లో మద్యం వ్యాపారాలు మద్యం సిండికేట్ దుకాణాలు విచ్చలవిడిగా, విపరీతంగా పెరిగిపోయాయని వాటి వల్లనే పేదరికం విపరీతంగా పెరిగిపోతుందని కాస్త కూస్తో కార్మికులు రైతులు,కూలీలు,పేదవాళ్లు కూలినాలి చేసి సంపాదించుకున్న పైసలు పూర్తిగా మద్యం సేవించడానికే వాడుకుంటున్నారని కుటుంబాలను పోషించుకోలేక కల్తీ మందుకు బానిసలై లక్షలాదిమంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని గుర్తుకు చేశారు.గతంలో కులవృత్తులకు పెద్దపీట వేసారని గుర్తు చేస్తూ ఇప్పటి ప్రభుత్వాలలో కనీసం కులాలు అభివృద్ధి చేసిన ఆర్థికలోటుక వెసులుబాటు కల్పించబడేదన్నారు.పేదలకు ప్రభుత్వాల తరపున అన్ని విధాలుగా సహాయాలు అందబడాలని గుర్తు చేశారు.భరించరాని విషయమేమిటంటే ధనికులంతా పేదవాళ్లలో చేరిపోయి సంక్షేమాలను ప్రభుత్వ ఫలాలను అనుభవించే స్థాయికి దిగజారిపోయారని తీవ్రంగా విమర్శించారు.ముఖ్యంగా పెన్షన్ కు నోసుకోలేని ముసలి వాళ్లను చూస్తుంటే ఎంతో బాధ అనిపిస్తున్న సందర్భంలో రైతు భరోసా,రైతు రుణమాఫీలను ప్రభుత్వం తరపున లక్షల జీతాలు తీసుకుంటున్న ప్రభుత్వ ఉద్యోగులు కూడా లబ్ది పొందడం పేదలను తీవ్రమైన పేదరికంలోనికి నెట్టివేయడమే అన్నారు.ప్రభుత్వ ఉద్యోగాలు పొందుకోవడం కోసం పేదవాల్లను అణిచివేస్తూ చాలా చోట్ల ఆదయ దృవపత్రాలు కుల దృవ ప్రతాలను మార్చుకొని ప్రభుత్వ ఉద్యోగాలు పొందుకుంటున్నారని గుర్తు చేశారు.పేదలను ఆదుకోవాలని ప్రభుత్వాలపై విపరీతమైన ఒత్తిళ్లు వస్తున్నప్పటికీ ప్రభుత్వాలు ఉద్యమ తీవ్రతను అణిచివేస్తూ తిరుగులేని పరిపాలనను కొనసాగిస్తున్నాయని చెప్పుకుంటూనే పేదల అభివృద్ధిని పేరుకు మాత్రమే చూస్తున్నట్లుగా ప్రవర్తిస్తుండడం ఎంతో బాధాకర మన్నారు.ఆర్థికంగా అభివృద్ధి చెందిన ప్రతి ఒక్కరు పేదలకు సహాయ పడడానికి ఎన్నో రకాల వెసులుబాటులు ఉన్నప్పటికిని సిరిసంపదలపై ఉన్న శ్రద్ధ పేదలను ఆదుకోవడంలో చూపించలేకపోతున్నారని ఎంతో బాధపడ్డారు.తెలుగు రాష్ట్రాల్లో బాల కార్మికుల సంఖ్య పెరిగిపోతుండగా నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం అల్లాడుతుండగా రైతులు పంట గిట్టుబాటు ధర లేక కన్నీరు పెట్టుకుంటుండగా పేదవాళ్లు ఇల్లనివాసాలు కోల్పోయి ఆర్థికపరమైన ఇబ్బందులతో కూలి పనులు దొరకక వేదన పడుతుండగా, కార్మికులు కష్టపడి చేసుకుంటున్న పనికి గాను మద్యం షాపుల కూలి పైసలను తాగుడుకు పెడుతూ నష్టపోతుండగా పేదలను ఆదుకునేదెలా అంటూ సూటిగా అడిగారు.పేదలపై చూపిస్తున్న ప్రేమ పేద ప్రజలపై కనపరుస్తున్న జాలి ప్రభుత్వాలకు ఎప్పటికైనా మేలు చేకూర్చగలదన్న సంగతిని గుర్తుపెట్టుకుని పేదలను ఆదుకోవాలని పేదల తరపున అండగా నిలబడాలని పేదల సంక్షేమాలకు ప్రభుత్వాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రత్యేకంగా గుర్తు చేశారు.



## 10 ఏళ్లలో జరగని అభివృద్ధి రెండు సంవత్సరాల్లో పూర్తి... నాయిని

### రూ.2 కోట్లతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నాయిని శంకుస్థాపన..



**హనుమకొండ / జై భీమ్ న్యూస్ :**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిలో ఎలాంటి వెనకడుగు ఉండదని, ప్రతి కాలనీకి అవసరమైన మౌలిక సదుపాయాలను దశలవారీగా కల్పిస్తున్నామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని, అదే దిశగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో కూడా సమగ్ర అభివృద్ధి సాధించడానికి కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. ఆదివారం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నియోజకవర్గంలోని పలు డివిజన్లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా 58వ డివిజన్‌లోని ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు మరియు మురికి కాల్వల నిర్మాణ పనులను ప్రారంభించారు. 9వ డివిజన్‌లోని కాకతీయ లైన్ ప్రాంతంలో రూ. 1.30 కోట్ల వ్యయంతో సీసీ రోడ్డు మరియు సీసీ డ్రెయిన్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అదేవిధంగా 10వ డివిజన్‌లో అలంకార్ జంక్షన్ ఆవరణలో రూ. 29.50 లక్షలతో సీసీ డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మొత్తం రూ. 2 కోట్లకు పైగా నిధులతో ఈ అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతోందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్లలో జరగని అభివృద్ధి పనులను తాము రెండు సంవత్సరాల్లోనే వేగంగా పూర్తి చేస్తున్నామని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వాటికి తక్షణ పరిష్కారాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం మరియు అభివృద్ధి రెండూ సమానంగా అందుతున్నాయని ఎమ్మెల్యే చెప్పారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం తమ లక్ష్యమని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులు వేగంగా జరగాలంటే స్థానిక ప్రజల సహకారం కూడా అవసరమని, ప్రజలు సహకరిస్తే మరింత వేగంగా అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఎమ్మెల్యేకు స్థానికులు సమస్యలను వివరించగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, కాలనీ వాసులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దొర పాడెను మోసిన పోలీస్ బాస్‌లు..

### గౌరవ వందనంతో తుది వీడ్కోలు



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ హనుమంత జ్యోతి దొర (హెచ్.జె. దొర) అంత్యక్రియలు శనివారం హైదరాబాద్‌లో అధికార లాంఛనాలతో ముగిశాయి. ఈ సందర్భంగా తెలంగాణ డీజీపీ బి.శివధర్ రెడ్డి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్, సైబరాబాద్ కమిషనర్ ఎం. రమేశ్ స్వయంగా ఆయన పాడెను మోసి, తమ గురుభక్తిని, గౌరవాన్ని చాటుకున్నారు. శనివారం మధ్యాహ్నం జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసం నుంచి అంతిమయాత్ర ప్రారంభమైంది. ఈ యాత్రలో పలువురు ప్రస్తుత, మాజీ పోలీస్ అధికారులు, సిబ్బంది, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంతిమయాత్ర జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానం వరకు సాగింది. అక్కడ అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించి దొరకు తుది వీడ్కోలు పలికారు. అంతకుముందు, దొర భౌతికకాయానికి మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, దేవేందర్ గౌడ్, లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపకుడు జయప్రకాశ్ నారాయణ, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన నివాళులర్పించారు. మాజీ డీజీపీలు జితేందర్, అరవిందరావు, విశ్రాంత ఐపీఎస్ అధికారులు రాజీవ్ త్రివేది, కమలాసన్ రెడ్డి తదితరులు పోలీస్ శాఖకు దొర చేసిన సేవలను స్మరించుకున్నారు. 1965 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన హెచ్.జె. దొర, ఉమ్మడి రాష్ట్రంలో అత్యధిక కాలం డీజీపీగా పనిచేసిన అధికారులలో ఒకరు. నక్సలిజాన్ని కట్టడి చేయడంలో, ఫ్రెండ్లీ పోలీసింగ్ వంటి సంస్కరణలు తీసుకురావడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న 83 ఏళ్ల దొర, శుక్రవారం ఉదయం నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే.

## ఎర్రబెల్లి స్వర్ణ ప్రమాణ స్వీకారానికి హైదరాబాద్‌కు కాంగ్రెస్ నాయకుల భారీ కాన్వాయ్



**హన్మకొండ / వరంగల్, మార్చి 15 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా ఎన్నికైన ఎర్రబెల్లి స్వర్ణ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరుకావడానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ కాన్వాయ్‌గా హైదరాబాద్‌కు బయలుదేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆయుబు గారు జెండా ఊపి కాన్వాయ్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎర్రబెల్లి స్వర్ణకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, కార్పొరేటర్ శ్రీమన్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొరివి పరమేశ్వర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నల్గొండ రమేష్, కరాటే ప్రభాకర్, బిల్లా శ్రీకాంత్, జన్ను రవి, గోరటాల రాజు, వెల్దండి లక్ష్మణ్, శ్వేత బాబు, మార్తాంజనేయులు, రామ యాదగిరి, తోట బాలరాజు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నారగోని స్వప్న మురళి, తత్తర్ లక్ష్మణ్, చిన్న గోపి, తోట హరీష్, బూర నటరాజు, జన్ను వేణు, సింగర్పు చిరంజీవి, పెండ్యాల కొమురయ్య, గొర్రె ప్రశాంత్, గంజి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యేందుకు మహిళా కార్యకర్తలు, కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున వాహనాల్లో హైదరాబాద్‌కు బయలుదేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మహిళల సాధికారత కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు.

## వరంగల్ పట్టణ ప్రజలకు కాజీపేట ట్రాఫిక్ పోలీస్ వారి ముఖ్య గమనిక ఏమనగా!

**(కాజీపేట జై భీమ్ న్యూస్)**

2020 నుండి 2024 మధ్యలో మీ యొక్క ద్విచక్ర వాహనాలు డ్రంకెన్ డ్రైవ్, వితౌట్ డ్రైవింగ్ లైసెన్సు కేసు, పెండింగ్ చలాన్ కేసులో మరియు ఇతర ఏదైనా కారణం తో కాజీపేట ట్రాఫిక్ పోలీస్ వారికి పట్టుబడి, అట్టి వాహనం కాజీపేట ట్రాఫిక్ పోలీస్ వారి అధీనం లో ఉన్నచో, అట్టి వాహనం కి సంబంధిచిన సరియగు పత్రాలు తీసుకొని కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కి వచ్చి మీ వాహనాన్ని తీసుకొని వెళ్లగలరని కాజీపేట ట్రాఫిక్ పోలీస్ వారి విజ్ఞప్తి. ఇట్లు.. ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కాజీపేట ట్రాఫిక్.




## హసన్‌పర్తిలో అగ్నిప్రమాదం.. ఇంటి సామాన్లు దగ్ధం



**హసన్‌పర్తి, 15 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

హసన్‌పర్తి మసీదు సమీపంలోని కాలనీలో ఆదివారం అగ్నిప్రమాదం చోటుచేసుకుని ఒక ఇంటిలోని సామాన్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. విద్యుత్ వైర్లలో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం సంభవించినట్లు స్థానికులు తెలిపారు. అగ్ని ఒక్కసారిగా వ్యాపించడంతో ఇంట్లో ఉన్న మంచాలు, గృహోపకరణాలు, ఇతర విలువైన వస్తువులు మంటల్లో కాలిపోయాయి. ప్రమాదం జరిగిన సమయంలో ఇంటి సభ్యులు అప్రమత్తంగా బయటకు రావడంతో ప్రాణనష్టం తప్పింది. అయితే ఇంట్లోని సామాన్లు కాలిపోవడంతో బాధిత కుటుంబం తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంది. సమాచారం అందుకున్న వెంటనే తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఆర్వో ఫాజిల్, జీపీఎం వనమయ్య సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అలాగే కాంగ్రెస్ నాయకులు కనపర్తి కిరణ్‌కుమార్, పీసం సురేందర్‌రెడ్డి అక్కడికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి తక్షణ సహాయం అందించాలని స్థానికులు అధికారులను కోరారు.

## ఇది మీ ప్రభుత్వం, నేను మీ సోదరుడిని: ఇఫ్తార్ విందులో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

ముస్లిం సమాజ సంక్షేమం, అభివృద్ధికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొన్ని రాజకీయ శక్తులు మతాల పేరిట సమాజాన్ని విభజించి, ఉద్రిక్తతలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. “ఇది మీ ప్రభుత్వం, నేను మీ సోదరుడిని. తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అందరం కలిసికట్టుగా నిలబడదాం” అని రేవంత్ రెడ్డి ముస్లిం సోదరులకు పిలుపునిచ్చారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ప్రభుత్వం తరపున ఇఫ్తార్ విందు ఇవ్వడం సంతోషంగా ఉందని రేవంత్ రెడ్డి అన్నారు. “మనం సోదరభావంతో కలిసిమెలిసి జీవించాలి. దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలంటే అన్ని మతాల వారు ఐక్యంగా ఉండాలి. కొందరు మన మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు” అని ఆయన వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం ముస్లిం సమాజానికి ఇచ్చిన పదవులను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. మహ్మద్ అజారుద్దీన్‌కు కేబినెట్ మంత్రి పదవి, సీనియర్ నేత మహ్మద్ అలీ షబ్బీర్‌కు ప్రభుత్వ సలహాదారు పదవితో పాటు, ఎనిమిది మంది మైనారిటీ నేతలకు కార్పొరేషన్ పదవులు ఇచ్చామని తెలిపారు. క్రీడాకారులైన మహ్మద్ సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం, బాక్సింగ్ ఛాంపియన్ నిఖత్ జరీన్‌కు రూ. 2 కోట్ల బహుమతి అందించామని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వై.ఎస్. రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించి వారి విద్యా, ఉద్యోగావకాశాలకు బాటలు వేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజారుద్దీన్, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, కాంగ్రెస్ నేతలు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ లింగమూర్తి మృతి పట్ల డా. వాలి ఉల్లా ఖాద్రి సంతాపం

**వరంగల్, 15మార్చి 2026 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం మాజీ వైస్ చాన్స్‌లర్, ఆర్థిక శాస్త్ర విభాగానికి చెందిన ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ లింగమూర్తి ఆకస్మిక మరణం పట్ల ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ ((ఎఐఎస్ఎఫ్) మాజీ జాతీయ అధ్యక్షుడు, ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డా. సయ్యద్ వాలి ఉల్లా ఖాద్రి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ లింగమూర్తి విద్యార్థుల హక్కులు, భావోద్వేగాలను గౌరవించే గొప్ప విద్యావేత్తగా ఎప్పటికీ గుర్తుండిపోతారని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ఎదుర్కొనే కష్టకాలంలో వారికి అండగా నిలిచిన వ్యక్తిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో కాకతీయ విశ్వవిద్యాలయంలో విద్యార్థి నాయకుడిగా, కేయూ స్టూడెంట్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ను నడిపిస్తున్న సమయంలో ప్రొఫెసర్ లింగమూర్తి విద్యార్థి సమాజానికి నైతిక మద్దతు ఇచ్చారని, ప్రజాస్వామ్య విద్యార్థి ఉద్యమాలను ఎప్పుడూ ప్రోత్సహించారని డా. ఖాద్రి గుర్తుచేశారు. 2010లో ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఎఐఎస్ఎఫ్) 75వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా వరంగల్ పబ్లిక్ గార్డెన్స్‌లో జరిగిన సభకు తాను జిల్లా కార్యదర్శిగా ఆయనను వ్యక్తిగతంగా ఆహ్వానించగా, సాధారణంగా విద్యార్థి సంఘాల కార్యక్రమాలకు హాజరుకాని వైస్ చాన్స్‌లర్ అయినప్పటికీ తన ఆహ్వానాన్ని స్వీకరించి సభకు హాజరైన సంఘటనను ఆయన స్మరించారు.




విద్యార్థులపై ఆయనకు ఉన్న గౌరవం, ప్రజాస్వామ్య సంస్థల పట్ల ఉన్న ప్రోత్సాహాన్ని ఆ సంఘటన ప్రతిబింబిస్తుందని తెలిపారు. ప్రొఫెసర్ లింగమూర్తి నిజాయితీ గల వ్యక్తి, ప్రేరణనిచ్చే ఉపాధ్యాయుడు అని, విద్యార్థుల సమస్యలపై తన కట్టుబాటును పలుమార్లు ప్రశంసించారని, తాను పీహెచ్‌డీ పూర్తి చేసినప్పుడు కూడా అభినందించి సమాజానికి సేవ చేయాలని ప్రోత్సహించారని డా. ఖాద్రి పేర్కొన్నారు. ఆయన మరణం విద్యా రంగానికి, విద్యార్థి ఉద్యమాలకు తీరని లోటని పేర్కొంటూ ప్రొఫెసర్ లింగమూర్తి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ హృదయపూర్వక నివాళులు అర్పించారు. రెడ్ సల్యూట్ అని తెలిపారు.

# 14 సంవత్సరాల బాలికలకు హెచ్‌పీవీ టీకా తప్పనిసరిగా ఇప్పించాలి






### డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఏ. అప్పయ్య

**హన్మకొండ, 15 మార్చి 2026 (జై భీమ్ న్యూస్)**


గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు 14 సంవత్సరాలు నిండిన బాలికలకు హెచ్‌పీవీ టీకా తప్పనిసరిగా ఇప్పించాలని హనుమకొండ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌ఓ) డాక్టర్ ఏ. అప్పయ్య తెలిపారు. భారతీయ మహిళల్లో నమోదవుతున్న క్యాన్సర్లలో మొదటి స్థానంలో రొమ్ము క్యాన్సర్ (బ్రెస్ట్ క్యాన్సర్) ఉండగా, రెండవ స్థానంలో గర్భాశయ క్యాన్సర్ ఉందన్నారు. 2025 సంవత్సరంలో దేశవ్యాప్తంగా 78,499 కొత్త గర్భాశయ క్యాన్సర్ కేసులు నమోదవగా, 42,392 మంది మరణించినట్లు తెలిపారు. గర్భాశయ క్యాన్సర్‌కు ప్రధాన కారణం హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) అని పేర్కొన్నారు. ఈ వ్యాధిని నివారించేందుకు భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించగా, తెలంగాణ రాష్ట్రంలో మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా జరిగిన అధ్యయనాల ప్రకారం హెచ్‌పీవీ టీకాలు గర్భాశయ క్యాన్సర్‌ను నివారించడంలో 93 నుండి 100 శాతం వరకు ప్రభావవంతంగా పనిచేస్తున్నాయని వెల్లడించారు. ఈ వ్యాక్సిన్ 2006 సంవత్సరం నుండి ప్రపంచవ్యాప్తంగా వినియోగంలో ఉందని, ఇప్పటివరకు 500 మిలియన్లకు పైగా డోసులు ఇవ్వబడ్డాయని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో దాదాపు రూ.4,000 ఖర్చు అయ్యే ఈ వ్యాక్సిన్‌ను ప్రస్తుతం ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నదన్నారు. 14 సంవత్సరాలు నిండిన బాలికలకు ఒకే మోతాదుగా ఈ టీకా ఇవ్వబడు తుందని, 14వ పుట్టినరోజు పూర్తి చేసుకొని 15వ పుట్టినరోజు ఇంకా రాని బాలికలు ఈ టీకాకు అర్హులని తెలిపారు. ఈ టీకా వల్ల ఎలాంటి తీవ్రమైన దుష్ప్రభావాలు ఉండవని, కొంతమందిలో ఇంజెక్షన్ ఇచ్చిన ప్రదేశంలో నొప్పి, వాపు లేదా తేలికపాటి జ్వరం ఉండవచ్చని, అవి రెండు మూడు రోజుల్లో తగ్గిపోతాయని వివరించారు. హెచ్‌పీవీ టీకా సంతానోత్పత్తిపై ఎలాంటి ప్రతికూల ప్రభావం చూపదని, గర్భాశయ క్యాన్సర్‌కు కారణమయ్యే వైరస్ ఇన్ఫెక్షన్‌ను నివారించడం ద్వారా భవిష్యత్తులో సంతానోత్పత్తిని రక్షించడంలో సహాయపడుతుందని చెప్పారు. భారత ప్రభుత్వం అందిస్తున్న క్వాడ్రివాలెంట్ హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఒకే మోతాదుగా ప్రభావవంతంగా పనిచేస్తుందని తెలిపారు. హెచ్‌పీవీ టీకా ఇవ్వడానికి తల్లిదండ్రుల అనుమతి తప్పనిసరిగా అవసరమని, వారి సమక్షంలోనే టీకా ఇవ్వబడుతుందని స్పష్టం చేశారు. హనుమకొండ జిల్లాలో ప్రస్తుతం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి హనుమకొండ, పరకాల సామాజిక ఆరోగ్య కేంద్రంలో పని దినాల్లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు టీకా అందుబాటులో ఉంటుందని తెలిపారు. దశల వారీగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో కూడా ఈ సేవలను అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, గైనకాలజిస్టుల సంఘం (ఎఫ్ఓజిఎస్ఐ), ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సహకారం అందించాలని కోరారు. ప్రస్తుతం ఈ టీకా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్నందున పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినులు, ఇంటి వద్ద ఉన్న బాలికలను తల్లిదండ్రులు ఆసుపత్రులకు తీసుకువచ్చి ఈ టీకా వేయించాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి హనుమకొండ లేదా పరకాల సామాజిక ఆరోగ్య కేంద్రానికి నేరుగా వెళ్లి నమోదు చేసుకుని టీకా తీసుకోవచ్చని తెలిపారు. రిజిస్ట్రేషన్ అనంతరం వ్యాక్సినేషన్ సర్టిఫికేట్ కూడా ఇవ్వబడుతుందని, అలాగే సెల్ఫ్ రిజిస్ట్రేషన్. ఎం.ఓ.హెచ్.ఎఫ్.డబ్ల్యూ.గవ్.ఇన్ లో యువిన్ (యూ-విన్) పోర్టల్ ద్వారా స్వయంగా నమోదు చేసుకుని కూడా టీకా పొందవచ్చని డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఏ. అప్పయ్య తెలిపారు.

# కుక్కల జ్ఞానేశ్వర్‌కు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్ష పదవి

**హన్మకొండ, 15 మార్చి 2026 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన చారిత్రాత్మక ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను ప్రోత్సహిస్తూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సంస్థలో పలు బాధ్యతలను అప్పగిస్తోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షునిగా కుక్కల జ్ఞానేశ్వర్‌ను నియమిస్తూ సంస్థ నాయకులు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కుక్కల జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఓరుగంటి ఆనంద్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు భాష బోయిన రవీందర్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు చిలువేరు రమేష్‌లకు తెలంగాణ ఉద్యమ వందనాలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం సాధన కోసం జరిగిన ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి బాధ్యతలు అప్పగించడం ఆనందంగా ఉందన్నారు. తనకు అప్పగించిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుని పదవికి కట్టుబడి పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ఉద్యమకారుల సంక్షేమం కోసం సంస్థ నాయకత్వంతో కలిసి సమిష్టిగా కృషి చేస్తానని తెలిపారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని నిలబెట్టేందుకు, ఉద్యమకారుల హక్కులు, సంక్షేమం కోసం ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తానని అన్నారు. చివరిగా తెలంగాణ ఉద్యమం కోసం త్యాగాలు చేసిన




ఆకాంక్ష! అభివృద్ధి !! ఆత్మగౌరవం!!!

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం

తెలంగాణ రాష్ట్ర శాఖ (ఉమ్మడి వరంగల్ జిల్లా)

T. S. Regd:71/2026

| రాష్ట్ర అధ్యక్షులు | ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు |
|---|---|
| వోరుగంటి ఆనంద్ గారు | భాషాబోయన రవీందర్ యాదవ్ |
| 9440003172 | 8790507025 |

Lr. No.................... Date..15-03-2026

నియామక ఉత్తర్వులు

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం.......ఉమ్మడి వరంగల్ జిల్లా

.......ఉప అధ్యక్షులు....... గా

శ్రీమతి/శ్రీ.......కుక్కల జ్ఞానేశ్వర్.......గారిని నియమిస్తూ

మీరు సంఘం యొక్క నిబంధనలకు లోబడి . సంఘసభ్యులను విస్తరించుటకు .

తెలంగాణ ప్రజల మరియు ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చుటకు రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కోరకు . ఆత్మ గౌరవం. సంక్షేమం కోరకు కృషి చేయాలని కోరుతూ మీపై విశ్వాసంతో ఈ నియామక ఉత్తర్వులు జారి చేయడమైనది

భాషబోయిన రవీందర్ యాదవ్
(ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు)

అమరవీరులను స్మరించుకుంటూ తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు కృషి చేస్తానని చెప్పారు. జై తెలంగాణ... జై జై తెలంగాణ అంటూ తన సందేశాన్ని ముగించారు.

# కాకతీయ విశ్వవిద్యాలయం దివంగత ఆచార్య లింగమూర్తి

### హనుమకొండలో తన స్వగృహంలో తుది శ్వాస విడిచారు

**(హనుమకొండ జై భీమ్ న్యూస్)**



"కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి గారు ఆదివారం (మార్చి 15) ఉదయం దివంగత ఆచార్య లింగమూర్తి గారి నివాసానికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆచార్య లింగమూర్తి విద్యా, రంగాలలో చేసిన విశిష్ట సేవలను ఆయన స్మరించుకున్నారు. అనంతరం ఆచార్య లింగమూర్తి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ దుఃఖ సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యం కలగాలని ఆకాంక్షించారు."

## తాడికొండలో భూమి మ్యుటేషన్ లోపాలు: తహసిల్దార్ సహా నలుగురు అధికారులు సస్పెన్షన్

**గుంటూరు జిల్లా, 15 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**



తాడికొండలో భూమి మ్యుటేషన్ వ్యవహారంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన నేపథ్యంలో తహసిల్దార్ సహా నలుగురు రెవెన్యూ అధికారులను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. భూమి మ్యుటేషన్ ప్రక్రియలో తీవ్రమైన లోపాలు చోటుచేసుకున్నట్లు వచ్చిన ఫిర్యాదులపై జిల్లా అధికారులు విచారణ చేపట్టగా, నిబంధనలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకున్నట్లు తేలింది. దీంతో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటూ సస్పెన్షన్ విధించారు. ఈ క్రమంలో తాడికొండ తహసిల్దార్ పి. మెహర్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎన్. హనుమంతరావు, తాడికొండ--3 స్వర్ణ గ్రామానికి చెందిన గ్రామ రెవెన్యూ అధికారి టి. బ్రహ్మయ్య, తాడికొండ--4 స్వర్ణ గ్రామానికి చెందిన గ్రామ రెవెన్యూ అధికారి జి. రాంబాబులను సస్పెండ్ చేశారు. రెవెన్యూ వ్యవహారాల్లో పారదర్శకత పాటించాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ఈ సంఘటన ఇతర అధికారులకు కూడా హెచ్చరికగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# రబి సీజన్ ధాన్యం సేకరణకు సమగ్రంగా సిద్ధం కావాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్, 15 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

రాబోయే రబి సీజన్‌కు సంబంధించి ధాన్యం సేకరణ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు ముందస్తు సన్నాహాలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి పౌర సరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖల అధికారులతో కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రబి 2025--26 ధాన్యం సేకరణ, 2024--25 సీఎంఆర్ డెలివరీ, ప్రజా పంపిణీ వ్యవస్థ అమలు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ల నుండి బ్యాంక్ గ్యారంటీ పత్రాల సమర్పణ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించి అవసరమైన సూచనలు చేశారు. జిల్లాలో 2025--26 రబి సీజన్‌లో సుమారు 2 లక్షల 10 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు అయ్యే అవకాశముందని అంచనా ఉన్న నేపథ్యంలో, రైతులకు ఇబ్బందులు కలగకుండా సుమారు 240 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం సేకరణ ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని, అలాగే 2024--25 రబి సీఎంఆర్‌ను 100 శాతం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఖరీఫ్ 2025-26 సీఎం ఆర్ డెలివరీ వేగవంతం చేయాలన్నారు. గోదాముల్లో ధాన్యం నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని తెలిపారు. రైస్ మిల్లర్ల నుండి బ్యాంక్ గ్యారంటీ పత్రాలను తప్పనిసరిగా సేకరించాలని, రాబోయే ఏప్రిల్ రెండవ వారంలో రబి ధాన్యం కొనుగోలు ప్రారంభం అయ్యే అవకాశం ఉన్నందున మార్కెటింగ్ శాఖ ద్వారా అవసరమైన టార్పాలిన్లు, మాయిశ్చర్ మీటర్లు, వేయింగ్ మిషన్లు, ప్యాడీ క్లీనర్లు, డ్రయర్లు తదితర సామగ్రిని ముందుగానే సమకూర్చుకుని సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా అవుతున్న బియ్యం ఎలాంటి దుర్వినియోగం జరగకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్డీఓ రామ్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి మనోహర్, జిల్లా కోఆపరేటివ్ అధికారి నీరజ, సంబంధిత శాఖల అధికారులు, జిల్లాలోని రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

# నేటి అంశం: (ఐఏఎస్) అధికారులు కోర్టు ఆదేశాలను పాటించడం లేదా? 'కంటెంప్ట్ కేసు' వేసినా స్పందించకపోతే ఏం చేయాలి

**(ఢిల్లీ జై భీమ్ న్యూస్)**

సాధారణంగా కోర్టు ఏదైనా ఆర్డర్ ఇస్తే ప్రభుత్వ అధికారులు దానిని అమలు చేయాలి. కానీ కొందరు అధికారులు కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తుంటారు. మరికొందరు ('కంటెంప్ట్ ఆఫ్ కోర్ట్') కేసు వేసినా కూడా స్పందించకుండా కోర్టు సమయాన్ని వృథా చేస్తుంటారు. ఇలాంటి సందర్భాల్లో చట్టం చాలా కఠినంగా ఉంటుంది.

**(వాస్తవాలు) :**

1వ కోర్టు ధిక్కరణ అంటే ఏమిటి?: కోర్టు ఇచ్చిన తీర్పును కావాలని అమలు చేయకపోవడం లేదా గౌరవించకపోవడాన్ని 'కోర్టు ధిక్కరణ' అంటారు. వ స్పందించకపోతే ఏమవుతుంది?: కంటెంప్ట్ కేసులో కోర్టు నోటీసు ఇచ్చినా అధికారులు స్పందించకపోతే, దానిని కోర్టు చాలా సీరియస్‌గా తీసుకుంటుంది. వారు కోర్టుకు హాజరుకాకపోతే('నాన్-బైలబుల్ వారెంట్' ) జారీ చేసే అధికారం కోర్టుకు ఉంటుంది. 2వ శిక్షలు: కోర్టు ధిక్కరణ చట్టం, 1971 ప్రకారం.. దోషులుగా తేలితే జరిమానాతో పాటు 6 నెలల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంటుంది. ఇటీవల కాలంలో చాలామంది ఐఏఎస్ అధికారులకు హైకోర్టులు జైలు శిక్ష విధించడం మనం చూస్తున్నాం.




**పరిష్కారం.. (మీరు చేయాల్సిన చర్యలు):**

1. (పర్సనల్ అపియరెన్స్:) అధికారులు కౌంటర్ దాఖలు చేయకుండా కాలయాపన చేస్తుంటే.. వారిని వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాలని (పర్సనల్ ప్రెసెన్స్ ) ఆదేశించమని మీ న్యాయవాది ద్వారా కోర్టును కోరవచ్చు. 2. నాన్-బైలబుల్ వారెంట్: వరుసగా వాయిదాలకు హాజరుకాకపోతే, వారిని అరెస్ట్ చేసి కోర్టు ముందు ప్రవేశపెట్టమని పోలీసులకు వారెంట్ జారీ చేయమని కోరవచ్చు. ఇది అధికారులపై తీవ్ర ఒత్తిడి తెస్తుంది. 3. సర్వీస్ రికార్డ్స్: కోర్టు ధిక్కరణ కింద శిక్ష పడితే అది వారి సర్వీస్ కార్డుపై ప్రభావం చూపుతుంది. వారి ప్రమోషన్లు మరియు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా ఆగిపోయే అవకాశం ఉంటుంది. 4. హైకోర్టుకు వెళ్లడం: కింది కోర్టులో స్పందన లేకపోతే, వెంటనే హైకోర్టులో 'సివిల్ కంటెంప్ట్ పిటిషన్' దాఖలు చేయడం ద్వారా త్వరితగతిన ఫలితం ఉంటుంది.

# ప్రభుత్వం చెప్పింది చేయాలి... కానీ పర్వతగిరిలో మాత్రం మౌనం!

**హెచ్ఐవీ అవగాహన కార్యక్రమాలపై పీహెచ్‌సీ నిర్లక్ష్యం?**



**జై భీమ్ న్యూస్ /పర్వతగిరి**




హెచ్ఐవీ వంటి ప్రాణాంతక వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించడం ఆరోగ్య శాఖ ముఖ్య బాధ్యత. ప్రభుత్వం స్పష్టంగా మార్గదర్శకాలు జారీ చేసి గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచిస్తున్నప్పటికీ, పర్వతగిరి మండలంలో మాత్రం పరిస్థితి పూర్తిగా భిన్నంగా కనిపిస్తోంది. గ్రామాల్లో ప్రజలకు హెచ్ఐవీ వ్యాధి వ్యాప్తి మార్గాలు, నివారణ చర్యలు, పరీక్షల అవసరం వంటి అంశాలపై అవగాహన కల్పించాల్సిన కార్యక్రమాలు ఇప్పటివరకు కనిపించకపోవడం పట్ల స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలు, యువజన సంఘాలు, గ్రామ సభలు వంటి వేదికలలో ఆరోగ్య సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అవసరం ఉన్నప్పటికీ, అలాంటి చర్యలు కనిపించకపోవడం పట్ల విమర్శలు వినిపిస్తున్నాయి. దేశవ్యాప్తంగా హెచ్ఐవీ నియంత్రణ కోసం National AIDS Control Organisation ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు అమలు జరుగుతుండగా, రాష్ట్ర స్థాయిలో Telangana State AIDS Control Society ద్వారా కూడా గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచనలు ఉంటాయి. అయినప్పటికీ పర్వతగిరి మండలంలో మాత్రం ఈ కార్యక్రమాలు కనీసం కనిపించకపోవడం ప్రజల్లో అనుమానాలకు తావిస్తోంది. హెచ్ఐవీపై సరైన అవగాహన లేకపోతే సమాజంలో ప్రమాదాలు పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్న నేపథ్యంలో, పర్వతగిరి పీహెచ్‌సీ అధికారులు ఈ విషయంలో ఎందుకు నిశ్శబ్దంగా ఉన్నారో అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మండల వ్యాప్తంగా హెచ్ఐవీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ బాధ్యతలు స్వీకారం





**హైద్రాబాద్, 15 మార్చి (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ ఆదివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఘనంగా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఆ బాధ్యతలు నిర్వహించిన మొగిలి సునీతారావు నుండి స్వర్ణ అధికారికంగా పదవిని స్వీకరించారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ నాయకులు, మహిళా కార్యకర్తల సమక్షంలో ఉత్సాహభరితంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు అల్కా లాంబా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ మరియు తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, రాష్ట్ర మంత్రులు, తెలంగాణ మహిళా కాంగ్రెస్ ఇంచార్జ్ కమలాక్షి రాజన్, మయూరి సింగ్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ ఒక దేశం లేదా రాష్ట్రం నిజంగా అభివృద్ధి చెందిందా లేదా అన్నది అక్కడి మహిళల స్థితిగతులను బట్టి అర్థమవుతుందని అన్నారు. మహిళలు బలంగా ఉంటేనే సమాజం బలంగా ఉంటుందని, మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, విద్యా రంగాల్లో ముందుకు వెళ్లినప్పుడే రాష్ట్రం నిజమైన అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. ఈ ఆలోచనతోనే తెలంగాణ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన మొదటి రోజే ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో మహిళల సంక్షేమానికి ప్రత్యేక స్థానం కల్పించారని గుర్తు చేశారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల లక్షలాది మంది మహిళలు ప్రయాణ సౌకర్యంతో పాటు తమ ఆత్మగౌరవాన్ని కూడా పెంపొందించుకుంటున్నారని అన్నారు. పెరిగిన గ్యాస్ ధరల భారాన్ని తగ్గించేందుకు అర్హులైన కుటుంబాలకు రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని తెలిపారు. అలాగే అర్హులైన మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం అందించే ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేస్తోందని చెప్పారు. ప్రభుత్వ లక్ష్యం కేవలం సంక్షేమం మాత్రమే కాకుండా మహిళలను ఆర్థికంగా బలమైన నాయకులుగా తీర్చిదిద్దడం కూడా అని పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలను బలోపేతం చేస్తూ వచ్చే ఐదేళ్లలో లక్షలాది మంది మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని వివరించారు. మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు నిర్వహించే అవకాశాలు, సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు వంటి బాధ్యతలు అప్పగిస్తూ కొత్త అవకాశాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే వడ్డీ లేని రుణాలు అందిస్తూ మహిళల వ్యాపారాలను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. మహిళల ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని భావించి ప్రభుత్వం 'అమ్మ ఆరోగ్యం' కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా 18 సంవత్సరాలు దాటిన మహిళలకు ఉచితంగా అనేక ఆరోగ్య పరీక్షలు నిర్వహించి డిజిటల్ హెల్త్ కార్డులు అందిస్తున్నామని వివరించారు. క్యాన్సర్, డయాబెటిస్ వంటి వ్యాధులను ముందుగానే గుర్తించి సరైన చికిత్స అందించడమే దీని ప్రధాన లక్ష్యమని అన్నారు. విద్య, ఇతర రంగాల్లో కూడా మహిళలకు అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణలో మహిళా సంఘాలను భాగస్వామ్యం చేస్తూ వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. అలాగే గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక ఉపశమనం కలుగుతోందని పేర్కొన్నారు. మహిళలు బలంగా ఉన్నప్పుడు కుటుంబం బలంగా ఉంటుందని, కుటుంబం బలంగా ఉన్నప్పుడు సమాజం బలంగా ఉంటుందని ఆమె అన్నారు. ఈ నమ్మకంతోనే తెలంగాణ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. సోనియా గాంధీ ఇచ్చిన హామీ మేరకు మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో ప్రతి మహిళ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి శక్తిగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నానని ఎర్రబెల్లి స్వర్ణ తెలిపారు.

# కేటీఆర్ డ్రగ్స్ టెస్ట్‌కు సిద్ధమా?

**టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ సవాల్**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**




మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో వెలుగుచూసిన డ్రగ్స్ కేసు వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. ఈ కేసుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆయన బృందం సమాధానం చెప్పాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, డ్రగ్స్ రహిత సమాజం కోసమే 'ఈగల్' బృందం దాడులు చేస్తోందని, ఇందులో ఎలాంటి రాజకీయం లేదని స్పష్టం చేశారు. "కేటీఆర్, ఆయన అనుచరులు డ్రగ్స్ తీసుకుంటున్నట్లు అనుమానాలు ఉన్నాయి. అవసరమైతే డ్రగ్స్ పరీక్షలకు కేటీఆర్ సిద్ధం కావాలి. అసెంబ్లీ సమావేశాల సమయంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలందరం పరీక్షలు చేయించుకుందాం" అని ఆయన సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం కృషి చేస్తున్నారని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో డ్రగ్స్ సంస్కృతి పెరిగిపోయిందని ఆరోపించారు.

# ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అన్నవరం సమీపంలో పెద్దపులి కలకలం

**కాకినాడ, జై భీమ్ న్యూస్**

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో గత 16 రోజులుగా సంచరిస్తున్న పులి, ఇప్పుడు ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అన్నవరం సమీపానికి చేరడంతో తీవ్ర కలకలం రేగింది. దీంతో అటవీ, పోలీసు, దేవస్థానం అధికారులు అప్రమత్తమై భక్తులకు, స్థానిక గ్రామస్థులకు హెచ్చరికలు జారీ చేశారు. శంఖవరం, ఊరకొండ ప్రాంతాల నుంచి కత్తిపూడి మార్గం దాటిన పులి, మండపం గ్రామం పొలాల మీదుగా అన్నవరం పంపా రిజర్వాయర్ మార్గంలోకి ప్రవేశించిందని అటవీ అధికారులు అనుమానిస్తున్నారు. ఈ నేపథ్యంలో అన్నవరం, తాళ్లపాలెం, మండపం, బెండపూడి గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. పొలాల్లో పనిచేసే రైతులు వెంటనే ఇళ్లకు తిరిగి రావాలని సూచించారు. అన్నవరం వచ్చే భక్తులు కూడా ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని అధికారులు మైకుల ద్వారా ప్రచారం చేస్తున్నారు. ఘాట్ రోడ్డు, మెట్ల మార్గంలో ఒంటరిగా ప్రయాణించవద్దని, వాహనాలను ఎక్కడా నిలపవద్దని హెచ్చరించారు. రాత్రి సమయాల్లో వసతి గదుల నుంచి బయటకు రావద్దని స్పష్టం చేశారు. పులిని సురక్షితంగా బంధించేందుకు అటవీ శాఖ అధికారులు భారీ ఆపరేషన్ చేపట్టారు. కాకినాడ జిల్లా డీఎఫ్‌వో ఎన్. రామచంద్రరావు నేతృత్వంలో సుమారు 100 మంది సిబ్బంది గాలింపు చర్యల్లో పాల్గొన్నారు. ట్రాకింగ్ బృందాలు, డార్టింగ్ సిబ్బంది పులి కదలికలను నిరంతరం గమనిస్తున్నారని, అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ శ్రీకంఠనాథ రెడ్డి ఆపరేషన్‌ను స్వయంగా పర్యవేక్షిస్తున్నారని అధికారులు తెలిపారు. ప్రస్తుతం పులి సంచారం నేపథ్యంలో ప్రజలు, భక్తులు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# చిన్నారి పుట్టినరోజు చిరస్మరణీయ గుర్తింపు

**కోట్లల్లో ఒక్కరికి లభించే అరుదైన అవకాశం.**
**జై భీమ్ సంస్థల చైర్మన్ కూతురు చిట్టితల్లికి జన్మదిన శుభాకాంక్షలు.**
**తండ్రి ఆశయ లక్ష్యం కోసం ఇప్పటినుండే అడుగులేస్తున్న బంగారు తల్లి.**
**లెక్కకు మించిన పుట్టినరోజులు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా అభినందనైనది.**

**హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-**

కూతురు రూపంలో అరుదైన గౌరవాన్ని దక్కించుకున్న జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ అత్యానంద భరితులని చెప్పుకోవాల్సి ఉంది. మహానేత కాన్సీరామ్ పుట్టినరోజు తేదీన చిట్టితల్లి పుట్టినరోజు కావడం మహా విశేషం. తన తండ్రి సమాజం కోసం రాత్రనకా పగలనకా కష్టపడుతున్న తీరును ఇప్పటి నుండే గమనిస్తూ గుర్తిస్తూ తన తండ్రి గారాల ప్రేమను పొందుకుంటూనే తండ్రి శ్రమను కష్టాన్ని జాగ్రత్తగా పసిగడుతూ సమాజం కోసం పాటుపడుతున్న విధానాన్ని అతి సూక్ష్మంగా గమనిస్తూ తండ్రి ఆశయ లక్ష్యసాధన కోసం ఇప్పటినుండే అడుగులు వేస్తుండడం తండ్రి లక్షణాలను చిన్నప్పటినుండే అలవర్చుకుంటూ, ఆచరిస్తున్నట్లు కనిపిస్తుండడం చిట్టితల్లి గొప్పతనం. నా బంగారు తల్లికి జన్మదిన శుభాకాంక్షలు. ఈ రోజు ఎంతో ప్రత్యేకమైన రోజు అంటూ తన తండ్రి డాక్టర్ బరిగెల శివ తన భావోద్వేగాన్ని, ఆనందాన్ని, పంచుకున్నారు. భారతదేశ రాజకీయ చరిత్రను మారుస్తూ, బహుజన సమాజానికి దిశానిర్దేశం చేసిన మహానేత కాన్సిరాం జయంతి రోజు. అలాంటి మహానాయకుడి ఆలోచనలు, బాటలో నడిచే యువతలో నా బిడ్డ కూడా ఒకరిగా ఎదగాలని కోరుకుంటున్నాను. బహుజనుల గౌరవం, సమానత్వం, న్యాయం కోసం పోరాడిన మహానేత పుట్టినరోజు రోజునే నా కుమార్తె పుట్టడం నాకు గర్వకారణం. నా బంగారు తల్లి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుని సమాజానికి ఉపయోగపడే వ్యక్తిగా ఎదగాలని ఆశీర్వదిస్తున్నాను. జన్మదిన శుభాకాంక్షలు బంగారు తల్లి...నీ జీవితం వెలుగులు నింపాలి,నీ అడుగులు విజయాలకు దారి చూపాలని ఉన్నతమైన లక్ష్యాలను సాధించడం కోసం ఇప్పటినుండే కష్టపడి ఎదగాలని ప్రేమానురాగాలతో మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతున్నాము. తల్లిదండ్రులు తన సోదరుడు (భీమ్ రావ్ అంబేద్కర్ )చిట్టి తల్లికి ప్రత్యేక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయగా, బంధుమిత్రులు కుటుంబ సభ్యులు జై భీమ్ సంస్థల చైర్మన్ అనుచరులు, మిత్రులు సహచరులు, జై భీమ్ సంస్థలో సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు చిట్టితల్లికి ప్రత్యేకమైన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# డ్యూటీలు ఒక రాష్ట్రంలో... కుటుంబాలు మరో రాష్ట్రంలో..!

**హోంగార్డుల కన్నీటి విజ్ఞప్తి - స్థానికత ఆధారంగా వెంటనే బదిలీలు చేయాలి**

**"అయ్యా సీఎం సార్లు... మా బాధను వినండి"**

**హైదరాబాద్ / జై భీమ్ న్యూస్ :**

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేస్తున్న హోంగార్డులు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలు తీవ్ర ఆవేదన కలిగిస్తున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో హోంగార్డు ఉద్యోగాలకు ఎంపికైన పలువురు సిబ్బంది రాష్ట్ర విభజన తరువాత తమ కుటుంబాలకు దూరంగా జీవిస్తూ అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారు. "మా డ్యూటీలు ఒక రాష్ట్రంలో ఉంటే... మా కుటుంబాలు మరో రాష్ట్రంలో ఉన్నాయి. ఈ పరిస్థితిలో మేము ఎలా జీవించాలి?" అంటూ హోంగార్డులు రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులను వేడుకుంటున్నారు.

**రాష్ట్ర విభజన తర్వాత కూడా మారని పరిస్థితి**

2014 జూన్‌లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విభజన చెంది తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఏర్పడ్డాయి. ఆ సమయంలో చాలా ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులను వారి స్థానికత ఆధారంగా రెండు రాష్ట్రాలకు పంపించడం జరిగింది. అయితే హోంగార్డుల విషయంలో మాత్రం ఈ ప్రక్రియ పూర్తిగా అమలు కాలేదని హోంగార్డులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర విభజన తరువాత కూడా కొంతమంది హోంగార్డులు ఇతర రాష్ట్రాల్లోనే విధులు నిర్వహించాల్సిన పరిస్థితి కొనసాగుతోంది.

**డ్యూటీలు ఇక్కడ... కుటుంబాలు అక్కడ**

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 200 మంది ఆంధ్రప్రదేశ్ స్థానికత గల హోంగార్డులు పనిచేస్తున్నారు. ఇదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా దాదాపు 200 మంది తెలంగాణ స్థానిక హోంగార్డులు విధులు నిర్వహిస్తున్నారు. ఈ పరిస్థితి కారణంగా హోంగార్డులు కుటుంబాలకు దూరంగా జీవించాల్సి వస్తోంది. డ్యూటీలు ఒక రాష్ట్రంలో ఉండగా కుటుంబాలు మరో రాష్ట్రంలో ఉండటం వల్ల వారు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు.

**మానసిక, కుటుంబ, ఆర్థిక ఇబ్బందులు**

కుటుంబాలకు దూరంగా ఉండటం వల్ల హోంగార్డులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. తరచూ ప్రయాణాలు చేయాల్సి రావడం వల్ల రవాణా ఖర్చులు పెరుగుతున్నాయి కుటుంబ సభ్యులతో కలిసి ఉండే అవకాశం లేకపోవడం వల్ల మానసిక ఒత్తిడి పెరుగుతోంది. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను చూసుకునే అవకాశం లేకపోవడం బాధ కలిగిస్తోంది ఈ పరిస్థితుల్లో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించడం చాలా కష్టంగా మారిందని హోంగార్డులు చెబుతున్నారు.

**పిల్లల భవిష్యత్తుపై పెరుగుతున్న ఆందోళన**

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కొంతమంది హోంగార్డులు ప్రస్తుతం తెలంగాణలో పనిచేస్తూ అక్కడే నివసిస్తున్నారు. వారి పిల్లలు కూడా తెలంగాణలోనే చదువుకుంటున్నారు.

భవిష్యత్తులో వారు తమ స్వస్థలమైన ఆంధ్రప్రదేశ్ స్థానికతను కోల్పోయే పరిస్థితి రావచ్చని హోంగార్డులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది వారి కుటుంబాల భవిష్యత్తుపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందని వారు చెబుతున్నారు.

**ప్రభుత్వాలకు హోంగార్డుల వినమ్ర విజ్ఞప్తి**

ఈ సమస్యను పరిష్కరించాలంటూ హోంగార్డులు రెండు రాష్ట్రాల ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నారు. తెలంగాణలో పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ స్థానిక హోంగార్డులను ఆంధ్రప్రదేశ్‌కు ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న తెలంగాణ స్థానిక హోంగార్డులను తెలంగాణకు బదిలీ చేసేలా రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు పరస్పర అవగాహనతో నిర్ణయం తీసుకోవాలని వారు కోరుతున్నారు.

**మేధావులు, న్యాయవాదుల అభిప్రాయం**

ఇది చిన్న పరిపాలనా నిర్ణయంతో పరిష్కరించగల సమస్య అని మేధావులు, ప్రజా సంఘాలు అభిప్రాయపడుతున్నాయి. అల్పాదాయ ఉద్యోగులుగా నిరంతరం ప్రజలకు సేవలు అందిస్తున్న హోంగార్డులకు న్యాయం చేయడం ప్రభుత్వాల బాధ్యత అని న్యాయవాదులు కూడా సూచిస్తున్నారు. ఇంత సున్నితమైన అంశాన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉంచడం సరైనది కాదని వారు అభిప్రాయపడుతున్నారు.

**త్వరగా స్పందించాలని హోంగార్డుల ఆశ**

కాబట్టి రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, డీజీపీలు మరియు ప్రభుత్వాలు ఈ సమస్యపై వెంటనే దృష్టి సారించి స్థానికత ఆధారంగా హోంగార్డులను వారి స్వస్థల రాష్ట్రాలకు బదిలీ చేయాలని హోంగార్డులు వినమ్రంగా కోరుతున్నారు. "డ్యూటీలు అక్కడ... కుటుంబాలు ఇక్కడ... ఈ బాధకు ముగింపు ఎప్పుడు?" అని ప్రశ్నిస్తున్న హోంగార్డులు, తమ సమస్యకు రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు త్వరలోనే న్యాయం చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# మహిళలు మార్పుకు నాయకులు కావాలి

**గ్రామీణ మహిళలు ఉద్యోగార్థులు కాదు, ఉద్యోగ సృష్టికర్తలు కావాలి**

**బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు నా జీవితం ప్రజాస్వామ్యం ఇచ్చిన అవకాశాల ఫలితం**

**షీ స్పార్క్స్ 2026 సదస్సులో మంత్రి సీతక్క**

**(న్యూఢిల్లీ, జై భీమ్ న్యూస్)**

"బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు" సాగిన తన జీవిత ప్రయాణం ప్రజాస్వామ్య శక్తిని ప్రతిబింబిస్తుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ప్రజాస్వామ్య మార్గంలో సాధించే మార్పే శాశ్వతమని ఆమె అన్నారు. ఒకప్పుడు న్యాయస్థానంలో నిందితురాలిగా నిలిచిన తాను, కాలక్రమంలో అదే కోర్టులో న్యాయవాదిగా వాదనలు వినిపించిన సందర్భం తన జీవితంలో కీలక మలుపుగా నిలిచిందని గుర్తుచేశారు. భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఈ మార్పు సాధ్యమైందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో ముందంజలో ఉన్న మహిళా నాయకులను ఒక వేదికపైకి తీసుకువచ్చిన( "షీ స్పార్క్స్ 2026 ) కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క శనివారం నాడు పాల్గొని ప్రసంగించారు. ఓ జాతీయ మీడియా సంస్థ ఆధ్వర్యంలో ఢిల్లీ ఐఐటీలో జరిగిన కార్యక్రమంలో తన జీవితం, మంత్రిగా తీసుకున్న కీలక నిర్ణయాలపై నిర్వాహకులు అడిగిన పలు ప్రశ్నలకు తన అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా సమాజంలో మార్పు తీసుకురావడంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. వివిధ రంగాల్లో ముందుకు సాగుతున్న మహిళా నాయకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన నిర్వాహకులను ఆమె అభినందించారు. వ్యాపారవేత్తలు, పరిశోధకులు, ఐటీ నిపుణులు, రచయితలు, కళాకారులు, పరిపాలనాధికారులు వంటి అనేక రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న మహిళలు ఈ సమావేశంలో పాల్గొనడం ప్రేరణనిచ్చే విషయమని అన్నారు. ఇలాంటి వేదికలు మహిళల నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తాయని ఆమె తెలిపారు. తాను రాజకీయ కుటుంబం నుంచి రాలేదని, ములుగు జిల్లా జగ్గన్నపేట గ్రామానికి చెందిన ఆదివాసీ కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ ప్రజాసేవలోకి వచ్చానని మంత్రి గుర్తుచేశారు. ఒకప్పుడు అన్యాయం, దోపిడీకి వ్యతిరేకంగా నక్సలైట్ ఉద్యమంలో పనిచేసిన తన జీవితం





తర్వాత ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం పెరిగి ప్రధాన ప్రవాహంలోకి వచ్చానని తెలిపారు. విద్య ద్వారా జీవితాన్ని మార్చుకోవచ్చని నమ్మి న్యాయ విద్యను అభ్యసించి న్యాయవాదిగా పనిచేశానని, అనంతరం ప్రజల సేవ కోసం ఎన్నికల రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. తన జీవిత ప్రయాణాన్ని "బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు" అని పేర్కొంటూ, ప్రజాస్వామ్యం ద్వారా సాధించే మార్పు శాశ్వతమని మంత్రి సీతక్క అన్నారు. ఒకప్పుడు న్యాయస్థానంలో నిందితురాలిగా నిలిచిన తాను, తర్వాత అదే కోర్టులో న్యాయవాదిగా నిలిచిన సందర్భం తన జీవితాన్నిమలుపు తిప్పిందన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఇది సాధ్యమైందని ఆమె తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం (ఎస్ ఈ ర్ పి ) ద్వారా రాష్ట్రంలో 46 లక్షలకుపైగా మహిళలు స్వయం సహాయక సంఘాలుగా (ఎస్ ఛ్ జి ఎస్ ) ఏర్పడి సామాజిక-ఆర్థిక మార్పుకు దోహదపడుతున్నారని చెప్పారు. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీలు, చిన్న మధ్యతరహా వ్యాపారాలకు రుణాలు, మార్కెట్ అవకాశాలు కల్పిస్తూ మహిళలను ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ సృష్టికర్తలుగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి విధానం ద్వారా మహిళలకు పెద్ద స్థాయిలో వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని మంత్రి చెప్పారు. స్వయం సహాయక సంఘాలు బస్సులు నిర్వహించడం, కమ్యూనిటీ క్యాంటీన్లు నడపడం, వరి కొనుగోలు కేంద్రాలు నిర్వహించడం, పాఠశాల యూనిఫార్మ్‌లు తయారు చేయడం వంటి అనేక రంగాల్లో ముందంజలో ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన "ఇందిరా మహిళా శక్తి బజార్" ద్వారా గ్రామీణ మహిళలు తమ ఉత్పత్తులను నగర మార్కెట్‌కు నేరుగా విక్రయించే అవకాశాన్ని కల్పించామని చెప్పారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబాలు బలపడతాయని, సమాజం అభివృద్ధి చెందుతుందని మంత్రి సీతక్క అన్నారు. దేశ అభివృద్ధిలో మహిళలు కేవలం భాగస్వాములు మాత్రమే కాకుండా మార్పుకు నాయకత్వం వహించే స్థాయికి చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ... గ్రామీణ, ఆదివాసీ ప్రాంతాల నుంచి వచ్చే మహిళలకు అవకాశాలు కల్పించేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఒక చిన్న గ్రామం నుంచి వచ్చిన ఆదివాసీ అమ్మాయి మంత్రి కాగలిగిందని... సంకల్పం, విద్య, ప్రజాస్వామ్యం ఏ జీవితాన్నైనా మార్చగలదనిపేర్కొన్నారు. కార్యక్రమం నిర్వహించిన యువర్ స్టోరీ సంస్థ స్థాపకురాలు శ్రద్ధా శర్మ, నిర్వాహకులను మంత్రి సీతక్క అభినందించారు. మహిళలు అభివృద్ధిలో భాగస్వాములు మాత్రమే కాకుండా మార్పుకు నాయకులుగా నిలిచే భవిష్యత్తును కలిసి నిర్మిద్దామని ఆమె పిలుపునిచ్చారు.

# షాపింగ్‌కు తీసుకెళ్లలేదని.. కన్నబిడ్డల గొంతు నులిమి తల్లి ఆత్మహత్య

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

హైదరాబాద్‌లోని బోరబండలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. తమ పెళ్లి రోజున భర్త షాపింగ్‌కు తీసుకెళ్లలేదన్న మనస్తాపంతో ఓ మహిళ తన ఇద్దరు పిల్లల గొంతు నులిమి, ఆపై ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనలో ఆమె రెండేళ్ల కుమార్తె ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. కుటుంబ కలహాలే ఈ దారుణానికి కారణమని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. బోరబండ పెద్దమ్మనగర్‌లో నివసించే మురళి వేణు, సత్యవేణి (30) దంపతులకు కుమారుడు రుద్రాన్ష్ (5), కుమార్తె ధన్విక (2) ఉన్నారు. భర్త మురళి విద్యుత్ శాఖలో లైన్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం వారి పెళ్లి రోజు కావడంతో షాపింగ్‌కు వెళ్దామని సత్యవేణి భర్తను కోరింది. అయితే, కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న తన తండ్రిని డయాలసిస్ కోసం ఆసుపత్రికి తీసుకెళ్లాలని, మరోరోజు వెళ్దామని మురళి నచ్చజెప్పాడు. ఈ విషయమై ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగినట్లు సమాచారం. భర్త తన తండ్రిని తీసుకుని ఆసుపత్రికి వెళ్లిన తర్వాత సత్యవేణి దారుణ నిర్ణయం తీసుకుంది. ఇంట్లోకి వెళ్లి గడియ పెట్టుకుని, టీవీ సౌండ్ పెద్దగా పెట్టింది. అనంతరం పిల్లలిద్దరి గొంతు నులిమి, ఆ తర్వాత తానూ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. డ్యూటీ ముగించుకుని ఇంటికి వచ్చిన అత్త మంగాదేవి ఎంతసేపటికీ తలుపులు తీయక పోవడంతో కిటికీలోంచి చూడగా, కోడలు ఉరి వేసుకుని కనిపించింది. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు



తలుపులు పగలగొట్టి చూడగా, అప్పటికే సత్యవేణి, కుమారుడు రుద్రాన్ష్ మృతి చెందారు. కొన ఊపిరితో ఉన్న చిన్నారి ధన్వికను వెంటనే నిలోఫర్ ఆసుపత్రికి తరలించారు. సత్యవేణి మృతికి ఆమె భర్త, అత్తమామలే కారణమని మృతురాలి వదిన పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

# "ఆరోగ్య సేవలో హీరోలు... కానీ జీవనంలో బాధితులు"

**సుల్తాన్ బజార్ / జై భీమ్ న్యూస్ :**

ఎన్నో ఏళ్లుగా ప్రజల ఆరోగ్యానికి సేవ చేస్తున్న నేషనల్ హెల్త్ మిషన్ స్కీం (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగుల గుండెల్లో ఇప్పుడు ఒక్కటే ఆవేదన... 'మా సేవకు గుర్తింపు ఎప్పుడు?' అనే ప్రశ్న. కరోనా వంటి క్లిష్ట సమయాల్లో ప్రాణాలను పణంగా పెట్టి ప్రజల కోసం పని చేసిన ఈ ఉద్యోగులు, ఈరోజు తమ కుటుంబాల కోసం కన్నీళ్లు పెట్టుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. గత ఆరు నెలలుగా జీతాలు రాకపోవడంతో దాదాపు ఐదుగురు ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఎంతో బాధాకరం. తినడానికి తిండి లేక, అప్పులు తీసుకుని కూడా వాటిని తిరిగి చెల్లించలేక, ఇళ్ల అద్దె కట్టలేక తీవ్ర కష్టాల్లో మగ్గుతున్నాయి. పిల్లల చదువులకు ఫీజులు, పుస్తకాలు కొనలేక... అనారోగ్యం వచ్చినప్పుడు హాస్పిటల్‌లో చూపించలేక... ఎన్నో కుటుంబాలు తీవ్రమైన మనోవేదనతో జీవిస్తున్నాయి. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడిన ఈ చేతులు ఈరోజు సహాయం కోసం ఎదురు చూడాల్సి రావడం నిజంగా హృదయాన్ని కలిచివేస్తోంది. ఇకనైనా వారి బాధలను గుర్తించి, హెల్త్ మినిస్టర్ దయతో ముందుకు వచ్చి పెండింగ్ జీతాలను వెంటనే విడుదల చేస్తారని వారు ఆశతో ఎదురుచూస్తున్నారు. ఇది కేవలం జీతాల కోసం చేసే విజ్ఞప్తి కాదు... వారి గౌరవం, వారి కుటుంబాల జీవితం నిలబెట్టుకోవాలనే ఆర్తనాదం. ఇంకా ఎంతమంది ప్రాణాలు పోతే ప్రభుత్వం మేల్కొంటుంది? ఇంకా ఎంతమంది కుటుంబాలు రోడ్డున పడితే కానీ స్పందిస్తుంది? ప్రజల కోసం సేవ చేసిన ఈ ఉద్యోగుల కన్నీళ్లకు సమాధానం ఎప్పుడు దొరుకుతుంది?" అని ఉద్యోగుల కుటుంబాలు తమ బాధను వెలగకుతున్నారు.

# దివంగత ఆచార్య లింగమూర్తి...

**మరణం విద్యా ప్రపంచానికి తీరని లోటు**






**హనుమకొండ / జై భీమ్ న్యూస్ :**

కాకతీయ విశ్వవిద్యాలయం మాజీ ఆచార్యులు, ప్రముఖ విద్యావేత్త ఆచార్య లింగమూర్తి గారు హనుమకొండలోని తమ స్వగృహంలో తుది శ్వాస విడిచారు. ఆయన మరణ వార్త తెలిసిన వెంటనే విద్యా వర్గాలు, శిష్యులు, స్నేహితులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఎన్నో దశాబ్దాల పాటు విద్యా రంగానికి అంకితభావంతో సేవలందించిన ఆయన మరణం విద్యా ప్రపంచానికి తీరని లోటుగా భావిస్తున్నారు. ఈ సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి ఆచార్య లింగమూర్తి గారి నివాసానికి చేరుకుని వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఆచార్య లింగమూర్తి గారు విద్యా రంగంలో చేసిన విశిష్ట సేవలు, విద్యార్థుల భవిష్యత్తు కోసం చేసిన కృషి ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. ఆయన మార్గదర్శకత్వంలో ఎంతో మంది విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకున్నారని స్మరించుకున్నారు. అనంతరం ఆచార్య లింగమూర్తి కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి , వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులకు దేవుడు ధైర్యం, శక్తి ఇవ్వాలని ఆకాంక్షించారు. ఆచార్య లింగమూర్తి గారి సేవలు, ఆయన చూపిన మార్గం విద్యా ప్రపంచంలో ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలిచిపోతాయని పలువురు విద్యావేత్తలు, శిష్యులు నివాళులు అర్పిస్తున్నారు.

# బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్ పార్టీ.. కాల్పుల కలకలం!

**రంగారెడ్డి, జై భీమ్ న్యూస్**



రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని అజీజ్‌నగర్ ప్రాంతం శనివారం రాత్రి కాల్పుల శబ్దాలతో దద్దరిల్లింది. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి చెందిన బీఎమ్ఆర్ ఫామ్‌హౌస్‌లో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న డ్రగ్స్ పార్టీపై పోలీసులు మెరుపు దాడి చేశారు. ఈ క్రమంలో చోటుచేసుకున్న కాల్పుల ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను చేవెళ్ల డీసీపీ యోగేష్ గౌతమ్ మీడియాకు వివరించారు. ఫామ్‌హౌస్‌లో మద్యం, డ్రగ్స్ పార్టీ జరుగుతోందన్న పక్కా సమాచారంతో శనివారం రాత్రి 9:30 గంటలకు ఈగల్ టీమ్, ఎస్‌వోటీ, స్థానిక పోలీసులు ఏకకాలంలో దాడులు నిర్వహించారు. పోలీసుల రాకను గమనించిన నిందితులు భయాందోళనతో గాలిలోకి ఒక రౌండ్ కాల్పులు జరిపారు. ఢిల్లీకి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి నమీద్ మిశ్రా ఈ కాల్పులు జరిపినట్లు పోలీసులు గుర్తించారు. ఆ తుపాకీ రితేష్ రెడ్డికి చెందినదిగా ప్రాథమిక విచారణలో తేలింది. ఈ పార్టీలో మొత్తం 10 మంది పాల్గొన్నట్లు పోలీసులు ధ్రువీకరించారు. పట్టుబడిన వారిలో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డితో పాటు ఏపీలోని ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్ యాదవ్, రియల్ ఎస్టేట్ వ్యాపారులు నమీద్ మిశ్రా, రితేష్ రెడ్డి, రమేశ్, శ్రవణ్ కుమార్, విజయ్ కృష్ణ, కాసిక్ రవి, అర్జున్ రెడ్డి, ఒక మహిళ ఉన్నారు. వీరంతా వీకెండ్ పార్టీ కోసం వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడికి చేరుకున్నట్లు సమాచారం. పోలీసులు ఘటనా స్థలంలోనే డ్రగ్ టెస్ట్ కిట్‌లతో పరీక్షలు నిర్వహించగా.. రోహిత్ రెడ్డి, నమీద్ మిశ్రా, రితేష్ రెడ్డి, కాసిక్ రవి, అర్జున్ రెడ్డిలకు పాజిటివ్‌గా తేలింది. తామంతా వారం క్రితమే సిమ్లా, గోవా పర్యటనల నుంచి వచ్చామని, అక్కడే డ్రగ్స్ తీసుకున్నామని పోలీసులకు వాంగ్మూలం ఇచ్చినట్టు తెలిసింది. అయితే పూర్తిస్థాయి నిర్ధారణ కోసం వీరి రక్త నమూనాలను సేకరించి ఎఫ్ఎస్ఎల్ (ఖీూ) ల్యాబ్‌కు పంపినట్లు డీసీపీ తెలిపారు. సోదాల సమయంలో పోలీసులు సుమారు 2 గ్రాముల తెల్లటి పౌడర్‌ను (కొకైన్‌గా అనుమానం) స్వాధీనం చేసుకున్నారు. ఇది డ్రగ్సా కాదా అన్నది పరీక్షల తర్వాత వెల్లడిస్తామని అధికారులు తెలిపారు.



# కొరియాలో వరుణ్ తేజ్ 'కొరియన్ కనకరాజు'... చివరి షెడ్యూల్ షురూ

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కథానాయకుడిగా నటిస్తున్న కొత్త చిత్రం 'కొరియన్ కనకరాజు'. హారర్ కామెడీ జానర్‌లో వస్తున్న ఈ సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. తాజాగా చిత్ర యూనిట్ చివరి షెడ్యూల్ కోసం దక్షిణ కొరియాకు పయనమైంది. అక్కడ కీలకమైన చిత్రీకరణను ప్రారంభించినట్టు సమాచారం. దర్శకుడు మేర్లపాక గాంధీ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. కొరియాలో వారం రోజుల పాటు ఈ చివరి షెడ్యూల్ జరగనుంది. ఈ షెడ్యూల్‌లో వరుణ్ తేజ్, హీరోయిన్ రితికా నాయక్, నటుడు సత్యలపై కొన్ని ముఖ్యమైన సన్నివేశాలతో పాటు పాటలను కూడా చిత్రీకరించనున్నారు. కొరియాలోని అందమైన లొకేషన్లలో ఈ షూటింగ్ జరగనుంది. ఇప్పటికే ఇండియాలో మేజర్ పార్ట్ షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం, ఈ షెడ్యూల్‌తో చిత్రీకరణను పూర్తి చేసుకోనుంది. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలు సంయుక్తంగా ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాయి. ఇండియా, కొరియా నేపథ్యంలో సాగే ఈ కథలో వరుణ్ తేజ్ మునుపెన్నడూ చూడని కొత్త అవతార్‌లో కనిపిస్తారని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే వరుణ్ తేజ్ పుట్టినరోజున విడుదలైన టైటిల్ గ్లింప్స్ సినిమాపై అంచనాలను పెంచింది. ఈ చిత్రానికి తమన్ సంగీతం అందిస్తుండగా, మనోజ్ రెడ్డి కాటసాని సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. కొరియా షెడ్యూల్ పూర్తయిన వెంటనే పోస్ట్-ప్రొడక్షన్ పనులు వేగవంతం చేయనున్నారు.

# నిర్మాతగా నేను పూర్తిగా నష్టపోయా: విజయ్ సేతుపతి



సాధారణంగా సినీ పరిశ్రమలో తమ వైఫల్యాలను దాచుకోవాలని చూసే వారు ఎక్కువగా ఉంటారు. కానీ తమిళ నటుడు విజయ్ సేతుపతి మాత్రం తాను నిర్మాతగా మారి తీసిన సినిమాలన్నీ నష్టాలనే మిగిల్చాయని ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. కేవలం లాభాల కోసం కాకుండా, వైవిధ్యమైన కథల మీద ఉన్న మక్కువతోనే తాను సినిమాలు తీశానని ఆయన స్పష్టం చేశారు. నిర్మాతగా విజయ్ సేతుపతి తన ప్రయాణాన్ని 'సంగుతేవన్' అనే చిత్రంతో ప్రారంభించగా, అది మధ్యలోనే ఆగిపోవడంతో సుమారు రూ. 1.75 కోట్ల నష్టం వాటిల్లింది. ఆ తర్వాత ఆయన తన సొంత బ్యానర్‌పై నిర్మించిన ఆరెంజ్ మిఠాయి, మేర్కు తోడర్చి మలై, జుంగా, లాభమ్ వంటి చిత్రాలు విమర్శకుల ప్రశంసలు అందుకున్నప్పటికీ, ఆర్థికంగా మాత్రం ఆయనకు చేదు అనుభవాన్నే మిగిల్చాయి. అయినప్పటికీ, మనసుకు నచ్చిన కథలను వెండితెరకు పరిచయం చేశానన్న తృప్తి తనకు ఉందని, ఆ సినిమాల విషయంలో తనకు ఎలాంటి పశ్చాత్తాపం లేదని ఆయన చెప్పుకొచ్చారు.నిర్మాతగా ఎదురైన ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూనే, ప్రస్తుతం ఆయన డిజిటల్ రంగంలోకి అడుగుపెట్టారు. విజయ్ సేతుపతి నిర్మాణంలో రూపుదిద్దుకున్న 'కాట్టాన్' అనే వెబ్ సిరీస్ త్వరలో డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో విడుదల కానుంది.



# కొత్తింట్లో చేరిన 'దంగల్' నటి

'దంగల్', 'మిసెస్' వంటి చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ నటి సాన్యా మల్హోత్రా తన సొంతింటి కలను నెరవేర్చుకున్నారు. ముంబైలో కొనుగోలు చేసిన కొత్త ఇంట్లో ఆమె శనివారం గృహప్రవేశ పూజను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు సంబంధించిన ఫోటోలను తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పంచుకున్నారు. ఈ పూజా కార్యక్రమాల్లో సాన్యా గులాబీ రంగు చీరలో, వెండి ఆభరణాలతో సంప్రదాయబద్ధంగా కనిపించారు. ఆమె తల్లిదండ్రులు, సన్నిహితులు ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాన్యా ఓ భావోద్వేగ సందేశాన్ని పంచుకున్నారు. "సంవత్సరాల కలలు, కృషి, ఎదుగుదల ఫలితమే ఈ ఇల్లు. ఓర్పు, నమ్మకం యొక్క ఫలం ఎంత అందంగా ఉంటుందో ఈ ఇంటి ప్రతీ గోడ నాకు గుర్తుచేస్తుంది. నా ఈ ప్రయాణంలో నా కుటుంబం, స్నేహితుల నమ్మకమే నాకు అతిపెద్ద బలం. ఇది కేవలం ఇల్లు కాదు, నా ప్రయాణంలో ఒక చిన్న భాగం" అని ఆమె పేర్కొన్నారు. ఇక సాన్యా సినిమాల విషయానికొస్తే, ప్రస్తుతం అనురాగ్ కశ్యప్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'బందర్' చిత్రంలో ఆమె కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇందులో ఆమె తొలిసారిగా నటుడు బాబీ డియోల్‌తో స్క్రీన్ షేర్ చేసుకోనున్నారు. వాస్తవ సంఘటనల ఆధారంగా రూపొందిన ఈ సినిమా 2025 టొరంటో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శితమైంది. మే 22న ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది. దీంతో పాటు, రాజ్‌కుమార్ రావు సరసన 'టోస్టర్' అనే మరో కామెడీ చిత్రంలో కూడా ఆమె నటిస్తున్నారు.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM